

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

పేజీలు 13




## ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


వివరాలు 4లో



శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు 23-09-2025 నుండి 02-10-2025 వరకు దసరా మహోత్సవములు జరుగును.

దసరా మహోత్సవ ఆహ్వానము

శ్రీ అమ్మవారి విశేష అలంకారములు

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.

26-09-2025 శుక్రవారం శ్రీ ధనలక్ష్మిదేవి అలంకారము

27-09-2025 శనివారం శ్రీ శాకాంబరి దేవి అలంకారము

28-09-2025 ఆదివారం శ్రీ మహాచండి దేవి అలంకారము

29-09-2025 సోమవారం శ్రీ సరస్వతిదేవి అలంకారము

30-09-2025 మంగళవారం శ్రీ దుర్గాదేవి అలంకారము

01-10-2025 బుధవారం శ్రీ మహిషాసురమర్ధినీ దేవి అలంకారము



02-10-2025 గురువారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారము.

దసరా మహోత్సవాలలో పాల్గొనదలచిన ఉభయదాతలు రూ॥5,116/-లు చెల్లించి రశీదు పొందవలెను.

అమ్మవారి సేవలో.. జె.ఏకాంబరం, BA., కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్

దిగువపల్లి గ్రామం, చౌడేపల్లి మం॥, చిత్తూరు జిల్లా.


శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామివారు సరస్వతి అలంకారంలో వీణ ధరించి హంస వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

//తిరుమల, మేజర్‌న్యూస్//





## హంస వాహనంపై సరస్వతి అలంకారంలో

# శ్రీ మలయప్ప





చిన్న శేష వాహనంపై మాడవీధుల్లో శ్రీవారు



### పరిపాలన తెలియని నాయకులకు

## నామినేటెడ్ పదవులా..?

### కూటమిలో నిస్తేజం..!

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఎంపికలో వాస్తవాలు పరిశీలించని తెలుగుదేశం పార్టీ హై కమాండ్.


వివరాలు 5లో..




# పోషణ పక్వాడ్ వేడుకలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో రామభద్రపురం గ్రామపంచాయతీ నందు పోషణ పక్వాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడి కేందఅంగన్వాడి సూపర్ వైజర్ తోయజాక్షి, సర్పంచ్ గోళా హేమాద్రి నాయుడు ఆధ్వర్యంలో పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సూపర్వైజర్ తోయాజాక్షి మాట్లాడుతూప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషణ అభయాల్లో భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు..మహిళలు గర్భవతులు మంచిపోషకాహార స్థితిలో పెరుగుదల సాధించడం ప్రధానమంత్రి పోషణ అభియాన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పట్నుండి మహిళా శిశు వృద్ధి మంత్రిత్వ శాఖ పోర్షన్ పదార్థాలను అవగాహన కార్యక్రమాన్నిజరుపుతుందన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ప్రతి గ్రామాలలో తక్కువ ఆహార పదార్థాలను ఎక్కువ విటమిన్లను కలిగే ఆహార పదార్థాలు కలిగి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషణ కలుగుతుందని తోయజాక్షి తెలిపారు.ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. గర్భం నిర్ధారణమైన వెంటనే పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పంతులుగా జన్మిస్తారని గర్భవతులకు సూచించారు. సర్పంచ్ హేమాద్రి నాయుడు మాట్లాడుతూ పౌష్టికాహారంలో



పోషణ విలువలను పెంపొందించడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈనెల అంగన్వాడి కేంద్రాల వద్ద పెరుగుదల బిడ్డలను ఎత్తు,మరియు బరువులను, పరీక్షించుకోవాలన్నారు పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తోయజాక్షి, అంగన్వాడి టీచర్ అన్నమ్మ విజయ కోకిల మంజుల రాంబద్రపురం పంచాయితీ సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు హెల్పర్లు గర్భవతులు పాల్గొన్నారు.

# 100 కిలోల గంజాయి స్వాధీనం..ముగ్గురు అరెస్ట్

## ఆంధ్రా మదురైకి కారులో గంజాయి అక్రమ రవాణా



**శాంతిపురం మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ప్రాంతం నుండి కృష్ణగిరి మార్గంగా తమిళనాడులోని పలు జిల్లాలకు గంజాయి తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఈ రోజు కృష్ణగిరి మద్యనిషేధ విభాగ పోలీసులు రహస్య సమాచారం ఆధారంగా కృష్ణగిరి–కుప్పం రహదారిలోని చిన్నేపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఆంధ్రా రిజిస్ట్రేషన్ కలిగిన టాటా సుమో కారును ఆపి తనిఖీ చేసినప్పుడు, అందులో 100 కిలోల గంజాయి తరలిస్తున్నట్టు బయటపడింది. ఆ కారులో ఉన్న మదురై జిల్లా అయ్యంపట్టు గ్రామానికి చెందిన వెల్లపాండీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పంచాయితీ కేంద్రమైన కడపల్లికి చెందిన హరికృష్ణ, అదే పంచాయతీ పోడుచేన్లకు చెందిన వేణుగోపాల్ అనే ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే గంజాయి రవాణా కోసం వాడిన కారు మరియు ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పని సమయం పెంచడం దారుణం




**గూడూరు, మేజర్‌న్యూస్** కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్నే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏఐటియుసి నియోజకవర్గ సమితి అద్వర్యలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక చట్ట సవరణ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో నిర్ణయం చేయడం అన్యాయమని తెలిపారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు, నరేంద్ర మోడీ ప్రభుత్వం కొమ్ము కాస్తూ కార్మికుల శ్రమను దోచుకు నేందుకు 10 నుంచి 13 గంటల పని విధానాన్ని ప్రవేశ పెట్టడం దారుణమని అన్నారు. మహిళల భద్రత దృష్ట్యా నైట్ షిఫ్ట్ లను తొల గించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా నాయకులు సునీల్ , బిల్డింగ్ వర్కర్స్ నాయకులు మీరాభాయ్, శ్రీనివాసులు , మోహన్ పాల్గొన్నారు.

## అశోక్‌నగర్ వద్ద 8వ రాష్ట్ర పోషణ్ మాసోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్** 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సిడి పి ఓ మహబూబీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఊబకాయం నివారణ, నూనె, తీపి పదార్థాల వాడకం తగ్గించడం, జంక్ ఫుడ్ కు పిల్లలను దూరంగా ఉంచాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " 8వ రాష్ట్రీయ.పోషణ మాసం " కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ నెల 17 వ నుంచి అక్టోబర్ 16 వ తేది కేంద్రాలలో నిర్వహించ బడతాయని తెలియజేశారు. స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పోషకాహర పదార్థాల పై అవగాహన కల్పించారు. డిఐవై బొమ్మల తయారి గురించి, స్థానిన వంటల గురించి తెలియ చేసి వంటల ప్రదర్శన నిర్వహిం చడం జరిగింది. గ్రామీణ శక్తి కి మార్గం పోషకు బలమైన పునాది, డిజిటలైజేషన్ కోసం పర్వం సమన్వయ చర్యలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎ సిడిపిఓ శారదాంబ సూపర్ వైజర్ సుజన , సెక్టార్ లోని అందరు కార్యకర్తలు , ఆశ కార్యకర్త, ఏ యన్ యం పాల్గొన్నారు.

# సిద్ధాంతకర్త దీన్‌దయాళ్‌కు ఉపాధ్యాయుల ఘన నివాళి

**గుడిపాల, మేజర్ న్యూస్:** పూర్వ జనసంఘ్ నేత, బిజెపి సిద్ధాంతకర్త, ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతాన్ని రూపకల్పన చేసిన మహనీయులు, అంత్యోదయ లక్ష్య సాధన సృష్టికర్త పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతి కార్యక్రమాన్ని నేడు గుడిపాల మండల ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ చేపట్టి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని, పండిట్ దీన్ దయాళ్‌కి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిట్టిబాబు కొల్లా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ గురించి మాట్లాడుతూ ఓ వైపు క్యాపిటలిజం, మరోవైపు కమ్యూనిజం ప్రపంచాన్ని అశాంతిలో అభద్రతా భావంలో నెట్టేసిన వేళ, ప్రపంచ మానవాళి శాంతి, సంతోషాల కోసం, పోటీ ప్రపంచ హృదయంలో మానవత్వాన్ని మళ్ళీ బ్రతికించడం కోసం ఏకాత్మ మానవ దర్శనం పేరుతో మానవ సమాజానికి సంజీవని అందించిన మహాఋషి దీన దయాళ్ ఉపాధ్యాయ అని తెలిపారు ఈ సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు



చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్, గోపి, చంద్రం, ఏలుమలై, నంది మాధవ, శేఖర్, మురారి గోపి, నాటామ్ పెరుమాళ్, శోభన్ బాబు, రెడ్డి మస్తాన్, రాజేష్, గోపి, వాణిశ్రీ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన అంజూరు, వైసీపీ నేతలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** తొట్టంబేడు మండలం కనపర్తి గ్రామంలో పోతురాజు పెంచలయ్య తల్లి పోతురాజు వెంకటమ్మ అనారోగ్యంతో మరణించారు, వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించిన. అనంతరం వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అంజూరు లక్ష్మణ గిరిబాబు, కనపర్తి వెంకటేష్, అంజూర్ రుద్రయ్య, అంజూరు వసంతయ్య, కనపర్తి రాజా,కిష్టయ్య, భాను, సురేష్, నెలవలి ప్రసాద్, తదితరులు సంతాపం తెలియజేశారు.

## దగ్గోలు వేణురెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని రెడ్డి సాయి లతా మెడికల్స్ తమ్ముడు దగ్గోలు వేణు రెడ్డి ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డులో వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు గోరా, కంట ఉదయ్ కుమార్, ఫజల్, ముని కృష్ణారెడ్డి, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శీతాలాంబ సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం దేవీ నవరాత్రులు శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం వెలసిన శ్రీశ్రీశ్రీ సీతాలాంబతల్లిని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ముందుగా మాజీ శాసనసభ్యులు వారికి మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ పాలమంగళం రవి తదితరులు స్వాగతం పలికి అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కంట ఉదయ్ కుమార్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె వైద్య శిబిరం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** గుండె సంబంధిత రోగులకు సమస్యల పరిష్కారానికి నరువి హాస్పిటల్ ద్వారా నేరుగా చికిత్స పొంది అవకాశం కల్పించింది. ఈ మేరకు చిత్తూరు ప్రీతం హాస్పిటల్, వెల్లూరు నరువి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నరువి హాస్పిటల్ హార్ట్ అండ్ న్యూరాలజీ స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్, ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరం గురువారం నరువి హాస్పిటల్, ప్రీతం హాస్పిటల్ వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ప్రీతమ్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర కుమార్, నరువి హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రే జార్జ్, నరంబిల్ సర్జన్ డాక్టర్ లోకే రోగులను పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. వీరికి మెరుగైన శాస్త్ర చికిత్సలు వెల్లూరులోని నరువి హాస్పిటల్‌లో అవసరమయ్యే రోగులకు ఏర్పాట్లు చేశారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లో గుండె, నరాలు సంబంధిత రోగులు చికిత్స కోసం వెల్లూరు నరువి ఆసుపత్రికి వచ్చే సమయం ఖర్చును తగ్గించడానికి నరువి హాస్పిటల్ వైద్య నిపుణులు ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం నెలకు రెండుసార్లు నిరంతరంగా చిత్తూరు ప్రీతం హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరువి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, డాక్టర్ లోకేష్ ప్రీతమ్, హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆటో, ట్రాక్టర్ ఢీ..ఒకరు మృతి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఆటో, ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి చెందగా 11 మంది తీవ్రంగా గాయపడిన సంఘటన తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారి హైవే రోడ్డులో బోనంవారి పల్లి వద్ద చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... రొంపిచర్ల మండలం, చెంచమ రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ, పిచ్చి గుంట్లవారి పల్లికి చెందిన 14 మంది మహిళలు కలకడకు టమాటాలు కోయడానికి అదే గ్రామానికి చెందిన రాజేంద్ర ఆటోలో వెళ్లారు. అయితే బోనంవారి పల్లి వద్ద ఆటోను ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న అలివేలమ్మ (47) అక్కడికక్కడే మృతి చెందింది. అందులో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిలో మూరేవాండ్ల పల్లికి చెందిన రత్నమ్మ (65), పి. లక్ష్మీదేవి(50), పి. కాంతమ్మ (65), టి. నారాయణమ్మ(65), పి. కమలమ్మ(45), పి.నారాయణమ్మ(50), బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, ఆర్ సీ పురం కాలనీకి చెందిన పి. రాణి(37), ఎం. రమాదేవి (35), పిచ్చిగుంట్ల వారి పల్లికి చెందిన సి. రాజేశ్వరి(30), సి. కృష్ణవేణి (17) తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు 108 ద్వారా గాయపడిన వారిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలివేలమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



**మృతురాలు అలివేలమ్మ మృతదేహాన్ని సందర్శించిన జెడ్పీటీసీ**

ఆటో ప్రమాదంలో మృతి చెందిన పిచ్చిగుంట్ల వారి పల్లికి చెందిన అలివేలమ్మ మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రొంపిచెర్ల జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి సందర్శించారు. కూలికి వెళుతూ ప్రమాదం బారిన పడటం చాలా బాధించిందని అన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## శివజ్యోతినగర్ నీటి సమస్యపై నారా లోకేష్ గారు సానుకూల స్పందన



**తిరుపతి, మేజర్‌న్యూస్:** శివజ్యోతినగర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ తరఫున, తెలుగు దేశం పార్టీ అనుబంధ విభాగమైన తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాదరపు చాణుక్య గారు మంత్రి నారా లోకేష్ గారికి వినతిపత్రం సమర్పించారు. కపిలతీర్థం వద్ద వర్షపు నీరు వృధాగా అకారంపల్లి చెరువులో కలుస్తుండటంతో, శివజ్యోతినగర్, అయ్యప్ప కాలనీ, సత్య నారాయణపురం, భూపాల్నగర్, రాయల్ నగర్, జీవకోన, రాజీవ్ నగర్, క్రాంతినగర్ వంటి కాలనీల్లో సుమారు 25 వేలమంది ప్రజలు వేసవికాలంలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కపిలతీర్థం ఫారెస్టు ప్రాంతంలోని చిన్న గుంటను చెరువుగా అభివృద్ధి చేసి, వాగు నీటిని అనుసంధానం చేసి నిల్వ చేయాలని అభ్యర్థించారు. ఈ లేఖపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మంత్రి శ్రీ నారా లోకేష్ గారు సానుకూలంగా స్పందించారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు.

# కుప్పం అభివృద్ధికి సహకరించండి

## అక్టోబర్ లో పార్క్ పనులు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలని కడపిడి వికాస్ మర్మత్ కోరారు. గురువారం కుప్పం పట్టణం లోని జమీందారీ పార్క్ అభివృద్ధి పనులను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించినట్లు కడపిడి వికాస్ మర్మత్ తెలిపారు. గురువారం సాయంత్రం జమీందారీ పార్కు పరిసర ప్రాంతాలను కడపిడి వికాస్ మర్మత్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, టిడిపి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. జమీందారీ పార్కు తోపాటు షాపింగ్ కాంప్లెక్స్, డ్రైనేజీ, గెస్ట్ హౌస్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను వచ్చే నెలలో ప్రారంభించడం జరుగుతుందని పిడి తెలిపారు. పార్కు ముందు భాగంలో ఉన్న దుకాణ దారులకు ప్రత్యామ్నాయం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కుప్పం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్కు దుకాణదారులతో సైతం త్వరలోనే సమావేశమై వారికి ఇబ్బంది కలగకుండా ఏ విధంగా ప్రత్యామ్నాయం కల్పించాలని అన్నదానిపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, నవీన్, రెస్కో డైరెక్టర్ ఆర్మగం, కన్నన్, ఆర్ ఆర్ రవి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌తో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి పేర్కొన్నారు. చిల్లకూరు మండలం ఓడూరు ఆరోగ్య కేంద్రం నందు మహిళలు ఆరోగ్య రక్షణ కొరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టార్ట్ డైరెక్టర్ గుండాల లీలావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓడూరు సెగ్మెంట్ నందున్న మహిళలు బాలింతలు గర్భవతులు పాల్గొని డాక్టర్ సయ్యద్ షాలోమ్ అరాఫత్ మరియు పిహెచ్‌సి సిబ్బంది పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయించుకొని మందులు అందచేశారు. అంగన్వాడి కార్యకర్తలు వర్కర్లు సూపర్వైజర్లు సిడిపిఓలు బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తయారు చేసి స్టాల్ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళ ఆరోగ్య రక్షణ కొరకు ప్రతి గ్రామంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ షాలోమ్ ఆరాపత్ మరియు ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి సూపర్వైజర్ రేణుక అంగన్వాడి వర్కర్ రమాదేవి, సహాయకురాలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**ఏరూరులో...**

మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, అగన్‌వాడి వర్కర్లు, సహాయకురాలు, ఆశ వర్కర్లు గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ముఖ్యమంత్రిని కలిసిన మండల నేతలు



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం కలిశారు. అక్టోబర్ 2 తేది జరగబోవు మా అన్న నందిగం గురు ప్రసాద్ కుమారుడు నందిగం కౌశిక్ పెల్లి రావాలని కోరుతూ పెల్లి పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆర్ ఎస్ మనీ, చంద్ర శేఖర్, గిరిధర్, లోకేష్, ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెంబడిపాళెం గ్రామంలో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. వివరాల మేరకు మండలంలోని చెంబడిపాలేం గ్రామం నందు గ్రామ దేవత కూటా లమ్మ ఉత్సవాలలో భాగంగా విద్యుత్ దీపాలు అలంకరణ చేస్తున్న నగిరి పట్టణంకు చెందిన పన్నీరు సెల్వం (22) బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘతానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పోస్టు మర్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఇన్‌కమ్ ట్యాక్స్‌పై అవగాహన కార్యక్రమం




**గూడూరు, మేజర్‌న్యూస్** ఇన్‌కమ్ టాక్స్ అవగాహన కార్యక్రమాన్ని ఆదాయపు పన్ను అధికారి ఆషిష్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. గురువారం ఆదాయపు పన్ను ఇన్స్పెక్టర్ జి నాగరాజు ఈ సందర్భంగా పాన్-ఆధార్ లింకింగ్, ఈటీఆర్‌లు సమయానికి దాఖలు చేయడం, ఆలస్యంగా రిటర్న్ దాఖలు చేయడంవల్ల కలిగే ప్రభావాలు, పాత పన్ను విధానం మరియు కొత్త పన్ను విధానాల ఫీచర్లు, రిటర్న్ ఈ-వెరిఫికేషన్, ఎఐఎస్ పోర్టల్ వినియోగం, తప్పుడు రీఫండ్ క్లెయిమ్‌ల పరిణామాలపై విశదంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు రామ్మోహన్ రావు, పి పూర్ణచంద్రరావు, మోహన్, లెమన్ అసోసియేషన్‌కు చెందిన సిద్ధా రెడ్డి మరియు బిల్లు పెంచులయ్య, సోమిశెట్టి చెంచురామయ్య, వాణిజ్య సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పన్ను చెల్లింపుదారులకు సరైన సమాచారం అందించి, సమయానికి పన్ను ప్రక్రియలు పూర్తిచేయాలన్న సందేశాన్ని అందించారు.

## నాయుడుపేట లో అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల

**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట లో అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేసినట్లు సదరన్ రైల్వే ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య తెలియజేశారు. ఈరోడ్ నుంచి జోగ్బానికి వెళ్లే ఈరోడ్ అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ నాయుడుపేట రైల్వేస్టేషన్ లో నిలుపుదల చేశారు. గురువారం ఈరోడ్ నుండి బయలుదేరిన ఈరోడ్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం నాయుడుపేటకు చేరుకుంది. సదరన్ రైల్వే ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య, సుల్తాన్, కిరణ్, శరత్ కుమార్, రాఘవన్ తదితరులు స్వాగతం పలికారు. 28వ తేదీ ఆదివారం సాయంత్రం 3.15కు బయలుదేరి 30వ తేదీ రాత్రి 8.58గంటలకు నాయుడుపేటకు చేరుకుంటుందని తెలియజేశారు. రైల్వే ప్రయాణీకులు అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణీకుల సౌకర్యార్థంగా మరిన్ని రైళ్లను నాయుడుపేటలో నిలుపుదల చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.



# ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందమని, ప్రజలు తమ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు పట్టణం లోని గంగినేని చేరువు వద్ద స్వచ్ఛతహి సేవ 2025లో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నగర మేయర్ అముద, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాల్గొన్న వారి చే స్వచ్ఛతహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు శ్రమధానం కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చిత్తూరు జిల్లాలో సుమారు 2 వేల మంది కి పైగా పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని, వారి విధులు ఉదయం 4.30 గం.ల నుండి ఉ.10 గం. ల వరకు పని చేస్తున్నారన్నారు. నగరంలో ప్రతి రోజూ ఏర్పడే చెత్తలో సుమారు 50 శాతం బాధ్యత లేకుండా ప్రజలు పడవేసినవే ఉంటాయన్నారు. పార్కులు, బస్ స్టాండ్, మార్కెట్‌లు, పుర వీధులలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్‌లు, బిస్కట్, చాక్లెట్ కవర్ లు, ఇలా చెత్తను



భాధ్యత లేకుండా పడేస్తున్నారని, దీని కారణంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, పని భారం పెరుగుతుందన్నారు. నాగరికులుగా సమాజంలో పారిశుద్ధ్యం పై ప్రజలు కొంచం దృష్టి పెట్టి చెత్త బుట్టలను వాడడం ద్వారా పారిశుద్ధ్య కార్మి కులకు సహాయంగా ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండి, వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలయాలు, మసీదులు, చర్చి ల వద్ద మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించిందన్నారు. దీనితో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాల వద్ద పచ్చదనం పెంపు, పారిశుద్ధ్యం నిర్వహించాలని ఆదేశించిందన్నారు. చిత్తూరు పట్టణంలో సుమారు 1.75 లక్షల మంది ప్రజానీకం ఉన్నారని, వీరు ప్రతి నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా కాలనీలు, వీధులలో మొక్కలను నాటాలని కోరారు. మొక్కలు నాటాడడం ద్వారా పచ్చదనం పెరుగుతుందని, వాతావరణం చల్లబడుతుందని, ఆరోగ్యమైన వాతావరణం ఉంటుందన్నారు. నగరపాలక మేయర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద‌బాబు నాయుడుల సూచనలతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. నగరంలో పారిశుద్ధ్య కార్మికులకు పని భారం పెరిగిపోయిందని, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా చెత్తబుట్టలో పడవేయాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మాస్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సచివాలయ సెక్రెటరీ లు ఎన్ జి ఓ లతో సమన్వయం చేసుకుని ప్రజల భాగస్వామ్యంతో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అందరి బాధ్యతగా ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనవసరమైన వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, వ్యర్థాల నుండి సంపద సృష్టి చేయడం ద్వారా మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యమవుతుందన్నారు.

# పరి శుభ్రత ఉంటేనే మంచి ఆరోగ్యం

**- స్వచ్ఛ డివిజన్ గా 32 వ డివిజన్ చేద్దాం**
**- పారిశుద్ధ్య కార్మికులపై పని భారం తగ్గిద్దాం**
**- 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి**



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్** : పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యంగా ఉంటామని 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి పేర్కొన్నారు.స్వచ్ఛ తాహీ సేవ 2025లో భాగంగా గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 32 వ డివిజన్ నందు "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ స్వచ్ఛత" కార్యక్రమాన్ని స్వచ్ఛతా



ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు హేమావతి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నేతృత్వంలో 32వ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం కోసం నిర్వహించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వేకువజాము నుంచే పనిచేస్తున్నారని.. 50 శాతం చెత్త మన ద్వారానే ఉత్పత్తి అవుతోందన్నారు. ప్రజలు బాధ్యతగా వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా అవగాహనతో వ్యవహరిస్తే పారిశుద్ధ్య కార్మికులపై పనిభారం తగ్గించడమే కాకుండా నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రార్థన స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంచడానికి ప్రతినెల మూడవ శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే డివిజన్ పరిధిలో మొక్కలు నాటామని వివరించారు. ప్రజలు అవగాహనతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా డివిజన్ ను పరిశుభ్రంగా.. పచ్చదనంతో నింపవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, సచివాలయ సిబ్బంది దేవేంద్ర, నాయకులు మురళి, శ్రీనివాసులు, రమాదేవి, వీణ, యమునా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన నగర పరిధిలోని డీబీఆర్ రోడ్డు యాలమూరి పార్క్ లో నూతనంగా అయోధ్య రామ మందిరం నమూనాతో ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్



దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సురా సుధాకర్ రెడ్డి, టీటీడీ రిటైర్డ్ డెప్యూటీ ఈవో చిన్నంగారి రమణ ముఖ్య అతిథులుగా హాజరై భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి అయోధ్య రామ మందిరం ఆలయ నమూనాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు గత 27 ఏళ్లుగా అద్భుతరీతిలో అనేక వింతలతో కూడిన నమూనాలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాల విందు చేసిన అందిస్తున్న నిర్వాహకులు ఈ సారి అయోధ్య రామ మందిరం నమూనను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్యలోనున్న రామ మందిరాన్ని వాస్తవికత ఉట్టిపడేలా తిరుపతి ప్రజలకు చూపే విధంగా ఎగ్జిబిషేన్ లో రూపొందించామని తెలిపారు. వివిధ రాష్ట్రల నుంచి సుమారు 200 మంది కళాకారులచే 120 రోజులు శ్రమించి అయోధ్య మందిర నమూన, అయోధ్య బాలరాముని ప్రతిమను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఆధ్యాత్మికతతో పాటు వినోదాల విందును అందించాలనే సంకల్పంతో ఎగ్జిబిషన్లో 30కిపైగా అబ్బుర పరిచే ఎమ్యూజ్మెంట్స్ అతిపెద్ద జెయింట్ వీల్, కప్ అండ్ సాసర్, బ్రేక్ డ్యాన్స్, జంబోజెట్, డ్రాగన్ట్రన్, మనీ ట్రైన్, కొలంబస్, సెలంబో, హెలికాప్టర్, మేరి గ్రౌండ్ వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. వీటితో పాటు వందకుపైగా స్టా, రుచిక ఆహార పదార్థాలు, అనేక రకాల దుస్తులు, వస్తువులతో కూడిన స్టాల్స్ ఎగ్జిబిషన్లో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శించి ఈ ఎగ్జిబిషను ప్రజలందరూ తిలకించి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికతను, వినోదాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డిరెడ్డి శంకర్రెడ్డి, యాలమూరి నరేంద్ర, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, సాయి, సాయి దేవ్ యాదవ్ కుటమి నాయకులు, వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవం



**- చిన్న శేష వాహనం, హంస వాహనంలపై శ్రీహరి విహారం**
**- భక్తులను ఆకట్టుకున్న కళాకారులు, కేరళ వాయిద్యాలు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన గురువారం ఉదయం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి చిన్న శేష వాహనంపై శ్రీకృష్ణుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకార భూషితుడైన స్వామి వారు చిన్న శేషునిపై కొలువుదీరి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులను అలంరించారు. చిన్న శేష వాహన సేవ లో తరించిన భక్తుల గోవింద నామ స్మరణలతో గ్రామం పులకించింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో పాటు చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, చెవిరెడ్డి మంజుల దంపతులు వాహన సేవల్లో పాల్గొని విజయవంతం చేశారు.

**హంసవాహనంపై సరస్వతీ అలంకరణలో :** కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి హంస వాహనంపై స్వామివారు సరస్వతీ దేవిగా భక్తులను కటాక్షించారు. ఆలయంతో పాటు పరిసరాలన్నీ కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామి వారు హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు నేత్రానందం కలిగించారు. చెవిరెడ్డి కుమారులైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలు వాహనం మోసి తమ భక్తిని చాటుకున్నారు. గోవింద మాల ధరించిన ఆ ఇద్దరు యువతతో పాటు గోవింద నామస్మరణలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు ఆకట్టుకున్నారు. అంతకు ముందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి ఊంజల మండపంలో నిర్వహించిన ఊంజల సేవను భక్తులు వీక్షించి భక్తి సాగరంలో మైమరిచారు.



**ఆకట్టుకున్న కళా బృందాలు:** బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కళా బృందాలు, భజన బృందాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్నశేష, హంస వాహన సేవలో పాల్గొన్న భక్తులు స్వామిని దర్శించడంతో పాటు వాహనం ముందు వెళుతున్న కళాకారులు, భజన బృందాలను కళ్లారా వీక్షించి భక్తి సాగరంలో మునిగారు. కోలాటాలు, చెక్కభజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**భక్తితో సారె సమర్పణ:** శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వచ్ఛందంగా భక్తులు తీసుకువచ్చే సారెకు ఆలయం తరపున ధర్మకర్తల మండలి సభ్యులు, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. గ్రామ శివార్ల నుంచి సారె తీసుకు వచ్చిన భక్తుల ను మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి ఆలయం వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం దగ్గరుండి అందరికీ దర్శనం చేయించి అల్పాహారం పంపిణీ చేసి తరువాత హంసవాహన సేవలో భాగస్వామ్యం చేశారు. గురువారం ఉదయం చిన్నశేష వాహనంకు తిరుమలనగర్, న్యూ మంగళం, మంగళం క్వార్టర్స్, రణధీర పురం, సప్తగిరి కాలనీ, పద్మావతీపురం, శ్రీనివాసపురం, ఓటేరు, తణపల్లి, కుంట్ర పాకం పంచాయతీల నుంచి సారె తీసుకువచ్చి స్వామికి సమర్పించారు. అలాగే సాయంత్రం హంస వాహన సేవకు పాకాల మండలం పరిధిలోని నేంద్రగుంట, గాదంకి, ఆదెనపల్లి, కె.వడ్డేపల్లి, లింగనపల్లి, పాకాల, సామిరెడ్డిపల్లి, పంటపల్లి, చెన్నుగారిపల్లి, పెద్దబైనపల్లి గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి సారెను సమర్పించారు.

# పరిపాలన తెలియని నాయకులకు నామినేటెడ్ పదవులా!

**- కూటమిలో నిస్తేజం, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఎంపికలో వాస్తవాలు పరిశీలించని తెలుగుదేశం పార్టీ ఐ కమాండ్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పదవి కూటమిలో ప్రధాన భూమిక పోషిస్తున్న తెలుగుదేశం పార్టీకి దక్క కు పోవడం తెలుగుదేశం పార్టీ నిజమైన కార్యకర్తలకు మింగుడు పడడం లేదు. శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ జనసేన పార్టీకి కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిస్తేజంలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో మాజీమంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తో రాజకీయం చేసిన నాయకులకు దేవస్థానం బోర్డు మెంబర్లు గా ఇచ్చి, మున్సిపాలిటీ వార్డు మెంబర్ ఎక్కువ అనిపించే





వ్యక్తులకు పాలక మండలి చైర్మన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని చర్చించు కుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి నమ్మకమైన వ్యక్తులకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా రాకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా పరిశీలిస్తున్నారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడు, బొజ్జల సుధీర్ రెడ్డి కి నమ్మకస్తుడు రంగినేని చెంచయ్య నాయుడు దేవస్థానం పాలకమండలి పదవి కొరకు పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లను పలుమార్లు కలిసి విన్నవించారు. రంగినేనికి ఆ పదవి ఇచ్చి ఉంటే పెద్దరికంతో పరిపాలించి, దేవస్థానం అభివృద్ధికి కృషి చేసేవారు, అదేవిధంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి నమ్మినబంటు, నమ్మకస్తుడు, బిసి నాయకుడు, బీసీ కులాలలో పట్టున్న నాయకుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ కు పాలకమండలి చైర్మన్ పదవి ఇచ్చి ఉంటే బీసీ కులాలు మొత్తం సమీకరించి తెలుగుదేశం పార్టీకి వెన్ను, దన్నుగా ఉండేది. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు యువతీ, యువకులను సమీకరించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఐ కమాండ్ అనాలోచిత నిర్ణయాలు వలన ఎన్డీఏ కుటుంబ పరిపాలన దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ పెద్దలు తెలుగుదేశం పార్టీ , కుటమి అభివృద్ధికి కృషి చేసే, ప్రభావితం కలిగే పదవులు ఇవ్వాలని పలువురు చర్చించుకుంటూ ఉన్నారు.



## ముక్కంటి సేవలో నారా బ్రాహ్మణి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి, ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక రాహు కేతు పూజలు చేయించుకున్న నారా బ్రాహ్మణికి ఆలయ అధికారులు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి వారి సన్నిధిలో బ్రాహ్మణిని ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్, విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ ఓ రవి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ పేరు మీద ఘనంగా పూజలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని కొత్తపేటలో నెలకొన్న గంగమ్మ దేవాలయంలో ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో కుప్పం మున్సి పాలిటీ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాణిపాకం వెంకటేష్ పేరుమీద ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి గంగమ్మ దేవాలయం ధర్మకర్త శివకుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి గంగమ్మ దేవాలయ గోపురం పునర్నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన కాణిపాకం వెంకటేష్ కుప్పం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా బాధితులు చేపట్టడంతో ఆయన పేరుమీద అమ్మవారి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి ఆయనకు ఆలయ కమిటీ సభ్యుల తరపున సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కొత్తపేట ఇన్చార్జ్ అప్పు (ముఖేష్), టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మునియప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వాసు, 15వ వార్డు అధ్యక్షులు సుకుమార్, ఉపాధ్యక్షులు హరినాథ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్‌కు సాదర వీడ్కోలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి దర్శనం అనంతరం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉపరాష్ట్ర పతి సిపి రాధాకృష్ణన్ కు సాదర వీడ్కోలు లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, ఎం హరి జవహర్ లాల్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ రెవెన్యూ, (ఎండోమెంట్), డీఐజీ షిమోషి బాజ్పాయ్ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు



శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తిరుపతి, తిరుమల రెండు రోజుల పర్యటన ముంగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి తాజ్ హోటల్ సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది. డి ఐ జి షిమోషి బాచ్ పాయ్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి , సుగుణమ్మ, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి కి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## అన్నపూర్ణాదేవిగా కనకదుర్గ





**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా పట్టణంలోని కనకాచాలంపై వెలసిన కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో గురు వారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారి సన్నిధానం ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారు కూష్మాండ దుర్గగా అలంకృతులయ్యారు. 700 రంగం ఆలయంలో అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకరణలో కనిపించారు. వేడంలో వెలసిన దక్షిణ కాళికాదేవికి బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేశారు. పొన్నాలమ్మ గుడిలో అమ్మవారు శ్రీ గౌరీ దేవిగా దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ గుడి వీధిలోని ముత్యాలమ్మ ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయాలకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు.







## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి - బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధ్యక్షుడుగా, భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతావాది సిద్దాంతకర్తగా, భారతీయ జనతా పార్టీ హైందవ సిద్దాంతకర్తగా చిన్నతనం నుంచి దేశం కోసం, ధర్మం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, దేశ ప్రజల ఐక్యత కోసమే అహర్నిశలు పనిచేసి తన ప్రాణాన్ని త్యాగం చేయడం జరిగినదని కోలా ఆనంద్ వెల్లడించారు. ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక స్వదేశ్‌లకు సంపాదకీయులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ సిద్దాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదానికి ఆజ్యం పోసారు. తదుపరి 1968 ఫిబ్రవరి 11 అకాల మరణం చెందారు. ప్రతి ఒక్కరూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ యొక్క ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని యువతకు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, గరికపాటి రమేష్ బాబు, ప్రజ్ఞాశ్రీ, జీవి అమర్నాథ్, అమ్మపాలెం రమణారెడ్డి, పట్టణ బీజేపీ నేతలు బొక్కసం కిరణ్ మణి, కన్నా వెంకటేశ్వర్లు, లింగాబత్తిన గోపాల్, కోనేటి అయ్యప్ప, వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, హుకీం సింగ్, కిశోర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, భరత్ నాయుడు, నాగశేషు, సంజాకుల మురళి, కొండమిట్ట రవి, గాలి రమేష్, మారీ, పవన్, రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు అందుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రశంసలు అందుకున్నారు. తుడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మూడు నెలల వ్యవధిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తూ కూటమీ ప్రభుత్వం పట్ల ప్రజల్లోమరింత నమ్మకాన్ని కల్పిస్తున్న డాలర్స్ దివాకర్ రెడ్డి పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెచ్చుకుంటూ ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కి వివరించారు.



## ఘనంగా ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల నుంచి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ప్రొఫెసర్ టి.సుధా, ఫార్మసీ ప్రొఫెసర్ ఎస్.జోష్నా రాణి, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఔషధ నిపుణులు ప్రముఖ్యత్వం వారి సేవలు సమాజానికి ఎలా తోడ్పడతాయో విద్యార్థులకు వివరించారు. అనంతరం ఈ ఏడాది థీమ్ థింక్ హెల్త్ థింక్ ఫార్మసిస్ట్ అనే అంశంపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి అందులో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్ రజిని వారిని అభినందించారు.

## తిరుపతి స్పెషల్ సబ్ జైలు లో హెడ్ వార్డర్‌కు నేషనల్ అవార్డు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన 7 ఆల్ ఇండియా ప్రిసన్స్ డ్యూటీ మీట్ లో సెప్టెంబర్ 7 నుండి 11 తేదీ వరకు జరిగిన షార్ట్ పుట్ ఈవెంట్ లో 3ప్లేసులో రాజతం పతకం సాధించిన వై. సుధాకర్, హెడ్ వార్డర్ స్పెషల్ సబ్ జైలు, సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్, డిప్యూటీ జైలర్, శ్రీకాంత్ సిబ్బంది సమక్షంలో గురువారం జైలు సందు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## చిత్తూరులో ఘనంగా వరల్డ్ ఫార్మాసిస్ట్ డే



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని గాంధీ సర్కిల్ వద్ద శ్రీ వెంకటేశ్వర పారామెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ ఫార్మాసిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఫార్మసిస్టుల ప్రాముఖ్యత, ఔషధాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ చైర్మన్ డా. రావూరి వెంకటస్వామి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరి నేతృత్వం వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ మహేశ్వర, ట్రాఫిక్ ఏఎస్ఐ లోకానందం హాజరై విద్యార్థులను అభినందించారు. ఫార్మసిస్టులు ప్రజా ఆరోగ్య సంరక్షణ లో కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పెద్దపంజాణిలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల వెలుగు కార్యాలయంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవం గురువారం నిర్వహించారు. సీడీపీఓ ఉమారాణి మాట్లాడుతూ మనందరికీ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేయడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో రాష్ట్రీయ పోషణ మాసం జరుపుతామన్నారు. సరైన పోషకాహారం, పరిశుభ్రత,ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఎంపీడీవో కె. ఎన్. బాలాజీ మాట్లాడుతూ తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పులు, ధాన్యాలు, పాలు వంటివి ఉండేలా చూసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారాన్ని శుభ్రమైన వాతావరణంలో వండడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమణి చెప్పారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో మన వంతు పాత్ర పోషిద్దామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి, వెలుగు ఏపీఎం నీరజ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన, లత, పెద్దపంజాణి మండల మెడికల్ ఆఫీసర్ మురళి, అంగనవాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మహిళ నాయకురాలు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ను టిడిపి మహిళా నాయకురాలు గుర్రం రాణి మర్యాదపూర్వకంగా కలిశారు శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ని వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ గుర్రం వారి కండ్రిగకు చెందిన టిడిపి మహిళ నాయకురాలు మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో చంద్రబాబు గెలుపునకు కృషి చేసిన సేవలను వివరించారు అనంతరం పార్టీ అభివృద్ధికి కష్టపడాలని యువత రాజకీయాల్లో రాణించాలని సీఎం ఆమెను అభినందించారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి పట్టు వస్త్రాలు సమర్పణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పంచాయతీ రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పట్టు చీర ఆభరణాలు బెంగళూరుకి చెందిన నగేష్ బాబు జయంతి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టుచీర అందజేశారు. ఈరోజు ఉబేదాతలుగా జయరామరాజు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలీస్ స్టేషన్ పరిచయం



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓ ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక హాలో కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ వ్యవస్థ, వారి విధులు, భద్రతా చర్యలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా హాలో కిడ్స్ డైరెక్టర్ లోహిత్ కుమార్, ప్రిన్సిపాల్ పవిత్ర ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులకు పోలీసుల తీరుతెన్నులు, పరికరాలు, వాహనాలు, భద్రతా పద్ధతులు ప్రత్యక్షంగా చూపించి వివరించడం కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది.

**పోలీస్ వ్యవస్థపై అవగాహన:** చిన్నారులకు ఏఎస్ఐ శ్రీదేవి "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బాలల రక్షణ, అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తన గుర్తింపు, అత్యవసర పరిస్థితుల్లో 112 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. పిల్లలు ఆసక్తిగా విని ప్రశ్నలు అడగడం విశేషంగా నిలిచింది.తరువాత చిన్నారులు పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలను సందర్శించారు. స్టేషన్ సీఐ మహేశ్వర్ పిల్లలకు పోలీస్ హెల్మెట్, బేడీలు, లాటి, ఇతర రక్షణ పరికరాలు చూపించి వాటి ఉపయోగం వివరించారు. అలాగే పోలీస్ వాహనాల పాత్ర, నేర నియంత్రణలో వాటి ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.

**సన్మానం:** పిల్లలకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతగా ఏఎస్ఐ శ్రీ దేవికి పిల్లలు , ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. చిన్నారులు పూలగుచ్ఛం అందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది పిల్లలతో సరదాగా మమేకమై ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**విద్యార్థుల్లో ఉత్సాహం:** చిన్నారులు పోలీస్ స్టేషన్‌లో అడుగు పెట్టగానే ఆఫీస్ వాతావరణం, సిబ్బంది పనితీరు చూసి ఆశ్చర్యపోయారు. కొందరు విద్యార్థులు పోలీస్ డ్రెస్ వేసుకొని మరింత ఉత్సాహం చూపించారు. స్టేషన్ లోని విభాగాలు, రికార్డుల నిర్వహణ, పహారా విధులు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను తెలుసుకుని "పోలీస్ అన్నా అక్కలు ఎంత కష్టపడుతున్నారు" అని భావోద్వేగంతో స్పందించారు.

**ఉపాధ్యాయుల స్పందన :** హాలో కిడ్స్ ప్రిన్సిపాల్ పవిత్ర మాట్లాడుతూ "చిన్న వయసులోనే పిల్లలకు భద్రత, చట్టపరమైన అవగాహన ఉండాలి. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ విషయంపై పిల్లలు తెలుసుకోవడం అత్యంత అవసరం. ఈ అవగాహనతో పిల్లలు తమను తాము రక్షించుకోవడమే కాకుండా, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు" అని తెలిపారు.అనంతరం డైరెక్టర్ లోహిత్ కుమార్ మాట్లాడుతూ "పోలీస్ సిబ్బందికి మా కృతజ్ఞతలు. పిల్లల్లో భయం కాకుండా పోలీసులపై విశ్వాసం పెంచడం మా లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తాం" అని చెప్పారు.

**పోలీసుల సందేశం:** స్టేషన్ సీఐ మహేశ్వర్ మాట్లాడుతూ...."పిల్లలు చిన్నప్పటి నుంచే భద్రతా అంశాలను తెలుసుకోవాలి. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో 112 నెంబర్‌కు కాల్ చేయాలని గుర్తుంచుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరి భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తారు" అని అన్నారు.ఈ కార్యక్రమం వల్ల చిన్నారుల్లో పోలీస్ వ్యవస్థపై అవగాహన పెరిగింది. పోలీసుల పట్ల భయం కాకుండా స్నేహభావం పెంచే ప్రయత్నం విజయవంతమైంది. పిల్లల ముఖాల్లో కనిపించిన ఆనందం అందరినీ ఆకట్టుకుంది.

## జామ్ గేట్ 2026పై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**పద్మావతి మహిళా వర్సిటీ అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం ఐఐటి మద్రాస్ సహకారంతో గురువారం జామ్ గేట్ 2026పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెషన్‌లో రిసోర్స్ పర్సన్‌గా ఐఐటి తిరుపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గా ప్రసాద్ చల్లా హాజరై ప్రసంగించారు. జామ్ గేట్ పరీక్షలకు సంబంధించిన నిర్మాణం, తయారీ వ్యూహాలు కెరీర్ అవకాశాలపై డాక్టర్ ప్రసాద్ విలువైన అంతర్దృష్టులను అందించారు, విద్యార్థులు అంకితభావం విశ్వాసంతో వాటిని కొనసాగించడానికి ప్రేరేపించారు. జామ్ గేట్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకం ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగాధిపతి డాక్టర్ సి.వెంకటలక్ష్మి, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, ఫ్యాకల్టీ డాక్టర్ ఎం. శివపార్వతి, అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఇతర అధ్యాపకులు హాజరయ్యారు.

## కాత్యాయినిగా దర్శనమిచ్చిన వైష్ణవి మాత



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో కాత్యాయనీ దేవి అలంకారంలో దర్శనమిచ్చినారు. ఆలయ అర్చకులు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కలిగించారు. అమ్మవారి సన్నిధిలో లలితా సహస్రనామం పారాయణం జరిగింది. మదనపల్లి, పుంగనూరు, చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. గురువారం ఉబేదారులుగా పుంగనూరుకు చెందిన బాలాజీ రావు ధర్మపత్ని అనసూయ, నాగరాజ్ శెట్టి ధర్మపత్ని లలిత సత్యనారాయణ శెట్టి ధనలక్ష్మిగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### అన్నపూర్ణాదేవిగా బోయకొండ గంగమ్మ



శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయం లో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు అన్నపూర్ణా దేవిగా అవతరించారు. భక్తులను అలరించారు. ఉదయాన్నే ఆలయంలో వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అనంతరం యాగశాలలో పలు హోమాలను నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అలంకరణకు తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ ,పుంగనూరు చెందిన శివకుమార్ ధనలక్ష్మి , బోయకొండకు చెందిన ప్రసాద్ నాయుడు పూజిత, బి.కొత్తకోటకు చెందిన సాయి నిరంజన్ సకల, శ్రీకాంత్ శ్రీదేవి చిక్కబల్లాపూర్, నారాయణస్వామి లక్ష్మీదేవి అమ్మ బెంగళూరు రామోజీ గౌడ మంజులలో ఉభయదారులుగా వ్యవహరించారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాల్ బ్యూటిఫికేషన్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో వాల్ బ్యూటిఫికేషన్ కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్ అలీం బాషా ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది చేపట్టారు. స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థలను ఒక స్టాండ్ లో ఏర్పాటు చేసి వాటిలో మొక్కల్ని నాటి గోడకు అమర్చి సుందరంగా తీర్చిదిద్దారు. ప్రజలు కూడా ఇదే విధంగా వాల్ బ్యూటిఫికేషన్ లో భాగస్వాములై ఈ విధంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి లు కోరారు.

## శ్రీ కాత్యాయనిదేవిగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రం లో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి నాల్గవరోజు శ్రీ కాత్యాయనిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజు శ్రీ కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## భువనేశ్వరి దేవి రూప అలంకరణలో దుర్గాదేవి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువులో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు గురువారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, నాల్గవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ భువనేశ్వరి దేవి కి విశేష పంచామృత అభిషేకం, హోమము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ భువనేశ్వరి దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది అన్నారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి - సేవ కార్యక్రమంలో ఒక రోజు, ఒక గంట, ఒకేసారి శ్రమదానం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పురపాలక సంఘ పార్క్ యందు నందు నిర్వహించిన ఏక్ దిన్, ఏక్ ఘంట, ఏక్ సాత్ ( ఒక రోజు, ఒక గంట ,ఒకేసారి ) నినాదం తో నిర్వహించిన కార్యక్రమంలో మునిసిపల్ కమిష నరు కె.వి. క్రిష్ణారెడ్డి, పురపాలక సంఘ ఉద్యోగులు, పట్టణ ప్రజలతో కలిసి మున్సిపల్ పార్క్ నందు శ్రమదానం చేశారు. ఽకమిషనర్ మాట్లా డుతూ ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పురప్రజలు తమ యొక్క చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సిబ్బందికే అందించాలన్నారు. శ్రమదానం పట్ల అవగాహన కల్పించడం వలన సమాజంలో పెనుమార్పు వస్తుందని, అందువలన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటుందని అనే లక్ష్యంతో భాగంగా సదరు కార్యక్రమమును నిర్వహించడం జరిగినది అని అన్నారు. ఇందులో పురపాలక సంఘ శానిటరీ ఇన్స్పెక్టర్ కె.జి. పురుషోత్తం పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి అవతారంలో గ్రామ దేవత



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయం ,ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అం కాల పరమేశ్వరి ఆలయం, బొండ్ వీధిలో వెలసిన శ్రీ హను హను మంత లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా విజయ లక్ష్మి, లేట్ దయానంద వారి కుటుంబ సభ్యులు, చాముండేశ్వరి శ్రీధర్ రెడ్డి, పద్మావతి భాస్కర్ రాజు, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం బజారు వీధిలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారికి ఇరువైపులా దుకాణదారులు నిర్మించున్న అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజార్ వీధిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడడం వల్ల, రాబోయే నెలలో షుగర్ ఫ్యాక్టరీ ఎక్కువగా ఈ మార్గంలో చెరుకు ట్రాక్టర్లు ప్రయాణం సాగిస్తుంటాయి ఇందులో భాగంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ప్రజలు సహకరించి స్వచ్ఛందంగా అక్రములను తొలగించి, దుకాణానికి ఎదురుగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## బ్రాహ్మణపల్లిలో ఆరోగ్య వైద్య శిబిరం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని బ్రాహ్మణ పల్లిలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ కృష్ణ చైతన్య, పంచాయతీ సర్పంచ్ బట్టే శిరీష చాణిక్య ప్రతాప్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పా టు చేశారు. రోగులకు ఆరోగ్య సూత్రాలు, సలహాలు, సూ చనలు ఇచ్చారు. రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులను పంపిణీ చేశారు కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, గురుసాల కిషన్ చంద్,, గ్రామ కమిటీ అధ్యక్షులు కోదండ రెడ్డి, టిడిపి నాయకులు జై చంద్ర రెడ్డి, వెంకటేష్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యం లో శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ సహకారంతో క్యాన్సర్ అవగాహన కార్య క్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ముఖ్య అతిథిగా క్యాన్సర్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రి డాక్టర్ ఎస్.లక్ష్మీ సంధ్య మాట్లాడుతూ ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ పూర్తి స్థాయిలో కట్టడి చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సమతుల ఆహారం, వ్యాయామం, ధూమపానం, మద్యానికి దూరంగా ఉండడం ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి రాజమోహన్ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దిగువపల్లిలో పోషణ మాస ఉత్సవాలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచా యతీ కేంద్రం దిగువపల్లి పరిసర ప్రాంతాలలో పోషణ మహోత్సవాలను నిర్వహించారు. ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ సుజాత సూపర్వైజర్ సులోచనల ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్ర పరిధిలోని తల్లులు వారి భర్తలు బాలిక లకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. చుట్టుపక్కల గల రసాయనాలు లేనటువంటి ఆరోగ్యానికి బలం చేకూరేటువంటి ఆహార పదార్థాలను గుర్తించి సకాలంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవిస్తారని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అదేవిధంగా పరిసర ప్రాంతాల్లోని తల్లులు వారి భర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే స్వచ్ఛ నగరం సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ నగరం సాధ్యమని, ఆ దశగా ప్రజలందరూ సహకారంతో తిరుపతిని మరింత పరిశుభ్రతగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పద్మావతి మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంల్లో భాగంగా గురువారం మహిళా వర్సిటీ ఆవరణలో ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" అనే నినాదంతో స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి విసి ఉమ, రిజిస్ట్రర్ రజిని తోపాటు డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, రజక కార్పొరేషన్ మెంబర్ కరాటే చంద్ర హాజరై విద్యార్థులుతో కలసి




శ్రమదానం చేశారు. మనతోపాటు మన పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆ దశగా విద్యార్థులలో ఈ మార్పు తెస్తే త్వరగా ప్రజల్లో అవగాహన వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, వర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకరికి కారుణ్య నియామక ఉత్తర్వులు



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూ రు నగర పాలక కార్యాలయంలో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ ఉత్తర్వులను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అందించారు. కార్యాలయంలో పీహెచ్ వర్కరుగా పని చేస్తున్న వేదవతి ఈ ఏడాది మార్చిలో మృతి చెందారు. వేదవతి కుమారుడు జె.దుర్గాప్రసాద్ కు కారుణ్య నియామకం కింద ఆఫీస్ సబార్డినేటర్ గా ఉద్యోగ నియామకం చేస్తూ గురువారం ఉత్తర్వులను అందించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. పి.లోకేష్ పాల్గొన్నారు.

## కంచి కామాక్షి అలంకారంలో చౌడేశ్వరి దేవి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జిల్లాలో అత్యంత వైభవంగా జరుగుతున్న చదళ్ల శ్రీ చౌడేశ్వరి దేవి విజయదశమి వేడుకలలో గురువారం అమ్మవారు సాక్షాత్తు శ్రీ కంచి కామాక్షి రూపంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం నుంచి ఆలయంలో వేద పారాయణం నవగ్రహ హోమాలు వైభవంగా నిర్వహించిన అనం తరం ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉష్యశ్రీ దంప తుల సారధ్యంలో నవ సర్పసూత్ర హోమము నవ సర్ప నామావళి నిర్వహించి హోమగుండాలలో పూర్ణాహుతి సమర్పించారు. మధ్యా హ్నం అమ్మవారికి మంగళహారతి అనంతరం వందలాది మంది భక్తు లకు ఎన్.వి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శ్రీ కంచి కామాక్షి అవతారంలోని చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఎన్ వి ఆర్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా రెండవ రోజు పలు జట్లు పాల్గొన్నాయి. వినోద కార్యక్రమా లలో భాగంగా గురువారం సాయంత్రం ఢీ డాన్స్ విన్నర్ జానులిరీ, ఢీఫేం పండు వారి ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనలకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు చదళ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కూటమి ప్రభుత్వం బాధ్యత

### టిడిపి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహి ళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభు త్వం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" స్పెషల్ ప్రవేశపెట్టిం దని టిడిపి మహిళా నాయకు రాలు చంద్రగిరి ఎమ్మెల్యే నాని సతీ మణి సుధా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభి చారు. ఈ వైద్యశిబిరంలో 231 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పం దన లభించింది. ఇందులో ప్రత్యేకించి మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గైనకాలజీ, ఆర్థో, ఈఎన్టిటి, జనరల్, కంటి వైద్య పరీ క్షలు, ఫిజియోథెరపీ విభాగాలకు సంబంధించి 231 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల జబ్బులకు ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వైద్య నిర్ధారణ చేస్తారని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో డా.మురళి మోహన్, డా. మానస గంగ, డా.కవిత, డా.స్వర్ణలత, డా.కీర్తి,డా.హిమబిందు, డా.పవన్, డా రవీంద్రనాథ టాగోర్, డా.జీనత్ ఫర్హానా, డా. హేమంత్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం తుమ్మలగుంటలో శ్రీశక్తి చాము డేశ్వరి దేవి దేవాలయములో గురువారం ఉద యం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలం కారం,హోమం, మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమా లకు ఉభయదారులుగా వై వి రమణప్ప, వై.అలివేలు, యం.నాగరాజు,యం.అనిత, పి.ప్రభాకర్ రెడ్డి, శ్రీనివా సులు దంపతులు ఉభయదారులుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా వేణుగోపాల్ నాయుడు దంపతు లు, టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షుడు ఎ.ఈశ్వర్‌రెడ్డి, కత్తి. సుధాకర్, నాగూరు. శ్రీనివాసులు, భక్తి సంగీతకులు యశోద బృం దంచే అమ్మ వారి పాటల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఏర్పాట్లు అన్ని ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,ఆలయ పురోహితులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానానికి గమ్య స్థానం ఐకేఎస్ కేంద్రం

### - జాతీయ సంస్కృతి వర్సిటీలో ఐకేఎస్ కేంద్ర ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే కేంద్రంగా ఇండియన్ నాలెడ్జ్ సెంటర్ (ఐకేఎస్) ప్రారంభించడం శు భపరిణామమని ఎన్ఎస్యూ ఛాన్సలర్ ప్రొఫెసర్ నీడామంగళం గోపాలస్వామి పేర్కొన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో ఆయన అతిథులు, వర్సిటీ అధికారులతో కలిసి ఐకేఎస్ కేంద్రాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞాన, విజ్ఞాన, వైజ్ఞానికి అంశాలను అందించడమే ఐకేఎస్ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. విదేశీయులకు సైతం వర్సిటీ లోని ఐకేఎస్ కేంద్రం జ్ఞానానికి గమ్య స్థానం కావాలని ఆకాంక్షిం చారు. అనంతరం బ్రహ్మశ్రీ సహస్రావధాని, పద్మశ్రీ మాడుగుల నాగఫ ణిశర్మ మాట్లాడుతూ భారతీయ జ్ఞానపరంపరలో విశిష్ట పర్వం అవధా నమని, అవధాన కళా విద్యార్థుల్లో స్మృతి శక్తిని, ప్రతిభాశక్తిని వర్ధింప చేస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు భారతీయ జ్ఞాన పరంపరంలోని అనేక వైజ్ఞానిక మనోవైజ్ఞానిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ వెంకటనారాయ ణరావు, న్యూఢిల్లీ జాతీయ కోఆర్డినేటర్ గంటి సూర్యనారాయణ మూర్తి, డీన్లు రజనీకాంత్, దక్షిణామూర్తి శర్మ, ప్రొఫెసర్ శివ రామభట్, పీఆర్ఓ ప్రొఫెసర్ రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి అలంకరణలో కన్యకా పరమేశ్వరి దర్శనం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీచాము డేశ్వరిదేవి అలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తవీధిలోని శ్రీకన్యకాపర మేశ్వర అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభి షేకం, హోమం, కుంకుమార్చన చేపట్టారు. అనంతరం ఈ సంద ర్భంగా ఆలయంలోని మూలవిరాట్ ఆదిపరాశక్తి అమ్మవారి అలంకరణలో, ఉత్సవమూర్తి శ్రీచాముండేశ్వరిదేవి ఆలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని శ్రీబొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు శ్రీస్కందమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ దిండికుర్తి నరసింహులు, కమిటీ సభ్యులు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# తిరుమలలో వెంకటాద్రి నిలయం ప్రారంభించిన ఉప రాష్ట్రపతి, సీఎం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారత దేశ ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నిర్మించిన వెంకటాద్రి నిలయం, శ్రీవారి ప్రసాదాల ఇంగ్రెడియెంట్స్ విజన్ బేస్డ్ సార్టింగ్ మెషిన్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం వెంకటాద్రి నిలయం భవనము నకు సంబందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి శ్రీ ఆనంరామనారాయణరెడ్డి , రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్, టీటీడీ చైర్మన్ బి. ఆర్. నాయుడు, తిరుపతి, కోవూరు శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, అనంతపురం డిఐజి డా. పిమోషి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, ఎస్.పి సుబ్బారాయుడు, టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, టిటిడి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి, సీఎం

**తిరుమల, మేజర్‌న్యూస్** భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ , ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడులు గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం వారికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. అటు తరువాత 2026 సంవత్సరానికి సంబంధించిన టిటిడి క్యాలెండర్లు, డైరీలను ఉపరాష్ట్రపతికి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిటిడి బోర్డు సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.





### హంస వాహనంపై సరస్వతి

# అలంకారంలో శ్రీ మలయప్ప



మొదటిపేజీ తరువాయి

హంస వాహనసేవలో శ్రీ మలయప్పస్వామివారు జ్ఞాన మూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యానుసారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక. పాలను, నీళ్లను వేరుచేసే విచక్షణ దీని స్వభావం. ఇది ఆత్మానాత్మ వివేకానికి సూచిక. అందుకే ఉపనిషత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమహంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభావాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేందుకే హంస వాహనాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి. కాగా, బ్రహ్మోత్సవాలలో మూడో రోజైన శుక్రవారం ఉదయం 8 గంటలకు సింహవాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనసేవలు జరుగుతాయి. ఈ వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.









### శ్రీవారి చిన్నశేష వాహన సేవలో

# ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు









**తిరుమల, మేజర్‌న్యూస్**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం చిన్నశేష వాహన సేవలో మలయప్ప స్వామి విహరించుచుండగా 18 కళాబృందాలు 430 మంది కళాకారులు తమ కళా విన్యాసాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించి ఆహుతులను అబ్బురపరిచారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర అస్సాం, కేరళ, త్రిపుర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మరియు పాండిచ్చేరి మొత్తం 10 రాష్ట్రాల నుండి వచ్చిన వివిధ కళా బృందాలు వీక్షకులను భక్త్యావేశాన్ని కలిగించాయి. విశాఖపట్టణానికి చెందిన శ్రీమతి సునీత బృందం ప్రదర్శించిన గోవింద గానం నృత్యం కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వైభవాన్ని చాటినది. తెలంగాణకు చెందిన శ్రీ గౌరవి రెడ్డి బృందం ప్రదర్శించిన కుంభ మయూర నృత్యం నెమళ్ళు సంచరించినట్లుగా అనిపించినది. మహారాష్ట్రకు చెందిన శ్రీ తరుణ శేఖర్ బృందం ప్రదర్శించిన మహారాష్ట్ర జానపద నృత్యం మెరుపు వేగంతో ఔరా! అనిపించాయి. కర్ణాటకకు చెందిన డాక్టర్ దర్శిని మంజునాథ్ బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలా తరంగిణి నృత్యరూపకం భాగవతంలోని అనేక ఘట్టాలను గుర్తుకు తెచ్చినది. మండపేటకు చెందిన వీరవేణి బృందం ప్రదర్శించిన కోలాటం, కడప జిల్లాకు చెందిన సి. బాబు బృందం చేసిన డ్రమ్ము లయ విన్యాసాలు, విశాఖపట్నానికి చెందిన ఎం. లక్ష్మి బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ రసలీల రూపకం బృందావనం మధుర ప్రదేశాలలో శ్రీకృష్ణుడు గోపికలతో క్రీడించిన రాసకేలిని గుర్తుకు తెచ్చినది. కేరళకు చెందిన అభిషేక్ బృందం ప్రదర్శించిన కథకళి నృత్యం, పాండిచ్చేరికి చెందిన కె.తిరుముగన్ ప్రదర్శించిన కరగట్టం నృత్యం, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల నుండి డాక్టర్ ఉషారాణి ప్రదర్శించిన దేవేరుల చిన్నవాహన సేవ, మహారాష్ట్రకు చెందిన రాహుల్ హల్దే బృందం ప్రదర్శించిన హెూలీ నృత్యం, సి.హెచ్. అజయ్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, గూడూరుకు చెందిన శైలజా కుమారి బృందం ప్రదర్శించిన భక్త ప్రహ్లాద రూపకం భాగవతంలోని ప్రసాద చరిత్రను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. అస్సాంకు చెందిన జోయ్ దేవ్ దేకా బృందం ప్రదర్శించిన బోర్తాల్ నృత్యం అస్సామీ ప్రజల సంస్కృతి వైభవాన్ని చాటినది. పశ్చిమబెంగాల్ కు చెందిన ప్రసూన్ బెనర్జీ బృందం ప్రదర్శించిన జుహ్మర్ నృత్యం ఆ రాష్ట్ర సంస్కృతిని కనుల ముందు సాక్షాత్కరింపచేసినది. త్రిపురకు చెందిన రాజు మోగ్ బృందం ప్రదర్శించిన సన్గైన్ గొడుగు నృత్యం నర్తకులు జంటలుగా గొడుగులతో కలిపి ఒకరినొకరు కలిసి చేస్తున్న నాట్యం ఈ కళ త్రిపుర సంస్కృతిని ప్రతిబింబించినది. తూర్పు గోదావరి జిల్లా, తణుకుకు చెందిన పి.హారిక బృందం, తిరుమలకు చెందిన కె.శ్రీనివాసులు కోలాట నృత్యాలతో భక్తులను తన్మయ పరచారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232





# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక































## మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ పేరు మీద ఘనంగా పూజలు.

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని కొత్తపేటలో నెలకొన్న గంగమ్మ దేవాలయంలో ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాణిపాకం వెంకటేష్ పేరుమీద ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి గంగమ్మ దేవాలయం ధర్మకర్త శివకుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి గంగమ్మ దేవాలయ గోపురం పునర్నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన కాణిపాకం వెంకటేష్ కుప్పం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా బాధితులు చేపట్టడంతో ఆయన పేరుమీద అమ్మవారి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి ఆయనకు ఆలయ కమిటీ సభ్యుల తరఫున సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కొత్తపేట ఇన్చార్జ్ అప్పు (ముఖేష్), టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మునియప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వాసు, 15వ వార్డు అధ్యక్షులు సుకుమార్, ఉపాధ్యక్షులు హరినాథ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూనమరాజుపాళెంలో అన్నపూర్ణేశ్వరిగా పూజలందుకున్న శ్రీ మహాలక్ష్మి

**నగరి, మేజర్ న్యూస్:**



నగరి నియోజకవర్గం, నింద్ర మండలం, కూనమరాజుపాళెంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు దసరా ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్య ఈ అవతారం యొక్క విశిష్టతను తెలుపుతూ అమ్మవారు ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో అమృతాన్నం,వజ్రాలు పొదిగిన గరిటతో సాక్షాత్తుగా ఈశ్వరునికే భిక్షను అందిస్తుంది అన్నపూర్ణమ్మ. ఈ తల్లిని ధ్యానిస్తే ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారు ధరించిన అక్షయపాత్ర సకల శుభాలను అందిస్తుంది. బిడ్డల ఆకలి తీర్చడానికి ఆదిపరాశక్తి స్వయంగా అన్నపూర్ణాదేవిగా రావడం ఈ అవతార విశేషం. లోకంలో జీవుల ఆకలిని తీర్చటం కన్నా మించినది ఏది లేదన్నదే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం. నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో అమ్మను దర్శించుకుంటే అన్నాదులకు లోటు ఉండదని తెలిపారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి కర్పూర హారతులిచ్చారు. గీతాశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి వేద ఆశీర్వచనం అందజేశారు. ఉభయదారులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

## పరిసరాలు సుభ్రత మనందరి బాధ్యత, అందరికీ ఆరోగ్యం

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో స్వచ్ఛతనంద ఏక్ గంట ఏక్ దిన్ ఏక్ సాత్ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి స్వర్ణముఖి నది, రివర్ యు నుండి రామసేతువు వంతెన వరకు క్లీన్ చేసే కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యతని, వ్యక్తిగత శుభ్రతతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు.

# శక్తివంతమైన కుటుంబాల నిర్మాణానికి ఆరోగ్యవంతమైన మహిళ అవసరం..తహశీల్దార్ పార్థసారధి

**యాదమరి, మేజర్‌న్యూస్:**



శక్తివంతమైన కుటుంబాల నిర్మాణానికి మహిళ ఆరోగ్యమే ఎంతో ప్రాధాన్యమని యాదమరి మండల తహసీల్దార్ పార్థసారథి పిలుపునిచ్చారు. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ బి.అనిల్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం ప్రారంభించారని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో పెంచల వీరేంద్ర మాట్లాడుతూ ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వైద్య పరీక్షలు సలహాలతో పాటు గ్రామాల్లో మీ నివాస ప్రాంతాల్లో సైతం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది వస్తారు, ఏదో చేస్తారు కార్యదర్శి వస్తారు కాలువలు శుభ్రం చేస్తారు అని లేకుండా మీ వంతు మీరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర నాయుడు మాట్లాడుతూ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అవసరమైన వైద్య చికిత్సలు అందుతున్నదని ఇక్కడ సిబ్బంది ప్రజల అవసరం మేర స్పందించి చికిత్సలు అందిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు కుమార్ మాట్లాడుతూ యాదమరిలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన అనంతరం మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాయని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య భద్రతా దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం శక్తివంతమైన కుటుంబంగా మారుతుందనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి దేశవ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ వైద్య శిబిరాల్లో మహిళలకు రక్త పోటు, మధుమేహనం, గర్భాశ కాన్సర్, రొమ్ము క్యాన్సర్ తో పాటు పిల్లలకు సంబంధించిన వివిధ రకాల జబ్బులకు చికిత్సలు అందిస్తామన్నారు. కొత్తగా ఏదైనా జబ్బులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని ఉన్నత వైద్యం కోసం కార్పొరేట్ తరహా ఆసుపత్రులకు ఉచితంగా తరలించి చికిత్స అందిస్తామని డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమం చివరగా ప్రపంచ ఫార్మ సిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదమరిలో పని చేస్తున్న ఫార్మసిస్ట్ సైలశ్రేణి దుస్ శౌలవతో ఘనంగా సన్మానించారు. చివరగా ప్రతిజ్ఞతో కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాని, హెల్త్ అసిస్టెంట్ సురేంద్రనాద రెడ్డి, ఎమ్ ఎల్ హెచ్ పి లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పెద్ద ఎత్తున యాదమరి మండల ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం దళితవాడలో స్మశానాన్ని పరిశీలించిన ఆర్డీవో



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండల ఆలత్తూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం దళితవాడ స్మశానంకు దారి సమస్యపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు మేరకు నగిరి ఆర్టీవో అనుపమ గురువారం పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మశానం స్థలం సంబంధించి తహశీల్దార్‌కు నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దారు లోకేష్ యాదవ్, డిటి స్వరూపా రాణి, సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన దయాల్ జయంతి వేడుకలు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు





**చంద్రగిరి మేజర్ న్యూస్ :** చంద్రగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిత దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మునిరాజు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమమునకు భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటముని మాట్లాడుతూ, చంద్రగిరి బస్టాండ్ నందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వాధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త ఏకాత్మత మానవతవాదము, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిత దీన దయాలు ఉపాధ్యాయ గారి జయంతి చంద్రగిరి నందు పండుగ వాతావరణం లో జరుపుకోవడం శుభపరిణామం చెప్పారు వారి ఆశయాలకు అనుగుణంగా ఈరోజు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు అంత్యోదయ స్ఫూర్తితో అనేక అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు.

అలాగే బిజెపి సీనియర్ నాయకులు టి సుబ్రమణ్య యాదవ్ మాట్లాడుతూ దీన్ దయాల్జి ఆశయాలకు కట్టుబడి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్ మునిగంగిరెడ్డి చంద్రబాబు యాదవ్, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్, నవీన్ కుమార్ రెడ్డి, టి ఏ వి ప్రసాద్ మహిళా మోర్చా నాయకులు ప్రశాంతి, చంద్రకళ, పుష్పలత, ఇందు శేఖర్ కిరణ్, సంగీతం దొరస్వామి, నరేష్ కుమార్ నాయుడు, మోహన రాజులు, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు చంద్రగిరి బస్టాండ్ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో డాక్టర్ కిషోర్ మృతి బాధాకరం

**- కార్పొరేటర్ డాక్టర్ సంధ్య త్వరగా కోలుకోవాలి**

**- తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష**

**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** వ్యక్తిగత పనిమీద గుంటూరు వెళుతున్న తిరుపతి నగర పాలక సంస్థ కార్పొరేటర్ డా సంధ్య, వారి భర్త డాక్టర్ కిషోర్ మరియు ఇతర కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం చిలకలూరి పేట వద్ద ప్రమాదానికి గురి కావడంతో డాక్టర్ కిశోర్, కుమార్తె అశ్విత మరణించడం బాధాకరమని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తన ప్రకటనలో తెలిపారు. చిన్న వయస్సులో వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ కిషోర్ మృతి సమాజానికి లోటు. ఇదే ప్రమాదంలో చిన్నారి అశ్విత మరణించడం హృదయాన్ని కలిసివేస్తుంది. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిన్నారి మృతి బాధాకరం. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు న్నాను. కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాతోటి కార్పొరేటర్ డాక్టర్ సంధ్య ఇతర కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలి. తన భర్తను, ఉజ్వల భవిష్యత్తు ఉన్న కుమార్తెను కోల్పోయిన డాక్టర్ సంధ్య బాధ ఎవరూ తీర్చలేనిది. ఈ విపత్కర సమయంలో డాక్టర్ సంధ్య కోలుకోవడంతో పాటు కుటుంబంలో నెలకొన్న అసాధారణ విషాదాన్ని తట్టుకుని నిలబడే మానసిక ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.




# కార్మికుల హక్కులను కాలరాస్తే సహించం

**పని గంటల పెంపు విరమించుకోవాలి.. చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కె వై రాజా డిమాండ్..**

**చంద్రగిరి, మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం,సెప్టెంబర్,24: అసెంబ్లీ సమావేశాల్లో పనిగంటల పెంపదలను ఆమోదించడంపై నిరసిస్తూ ఏపీ స్కీంవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు చంద్రగిరి టవర్ క్లాక్ దగ్గర నిరసన ఆందోళన జరిగింది. ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ ఇన్చార్జి కేవై రాజా సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాల రాస్తే సహించేది లేదని, ఉద్యోగుల కార్మికులపై పనిభారం మోపెందుకే పని గంటల పెంపు అని, పని గంటల పెంపుదల తక్షణమే విరమించుకోవాలని, కార్మికుల,ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉద్యమిస్తూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. పని గంటల పెంపుదల కార్పొరేట్ వ్యక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అదాని, అంబానీలకు లాభం చేకూర్చేందుకు, వారికి కొమ్ముకాస్తూ కార్మికుల రక్తమాంసాల శ్రమను దోచి పెట్టేందుకే, ఈ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల్లో పెంపుదల చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగాలను ఒక్కొక్క రంగాలుగా ప్రైవేటీకరణ చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం సన్నతిద్ధమవుతుందని, ఎనిమిది గంటల పని దినాలు కార్మిక చట్టంలో ఉన్న హక్కులని, 8 గంటల పని దినాలు అమలకు ఎన్నో పోరాట ప్రాణ త్యాగాలు చరిత్ర ఉన్నదన్నారు. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు పని గంటల పెంపు దినులను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు.ఉద్యోగులను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుంటే పని దినాలు పెంచుతుంటే అసెంబ్లీ సమావేశాల్లో వారి ఓట్లతో నెగ్గిన ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని, ఎందుకు వ్యతిరేకించలేదని, వ్యతిరేకించలేని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన అన్నారు. పని గంటల పెంపుదలపై పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పని గంటల పెంపుదలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, పని గంటలు పెంపుదలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తు అందాకారం అవుతుంది, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు. కే వై రాజా.గీత పార్వ దేశమ్మ కళావతమ్మ గీత తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన ఆరిమాని గంగమ్మ



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇల వేల్పు శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు వెంకటా చలపతి ఆచార్యులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి వివిధ పుష్పాలతో సుందరంగా బాల అన్నపూరాణదేవి అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి యాగశాలలో అన్నపూర్ణాదేవి హోమము, మహాభిషేకం పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూరహాల తో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట రాయల్, ఆలయ ధర్మకర్త లింగారెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి, జలంధర్ నాయుడు,సిద్దయ్య శెట్టి, వెంకటరామయ్య, ,తయ్యూరు పాయకట్టు ప్రజలు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం



**రామచంద్రపురం మేజర్ న్యూస్** రామచంద్రపురం మండలం లోని నంరావారివల్లి గ్రామంలోని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థావకులు జగద్గురువులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో సురభి గో సంరక్షణ శాల లో దసరా నవ రాత్రుల ఉత్సవాల లో భాగంగా అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం భాగ్యాన్ని కల్పించారు. జ్ఞాన ప్రకాసాన్ని ప్రసరించి భక్తుల హృదయాలను పవిత్రం చేశారు. గురువారం నాలుగవ రోజున నిర్వహించిన ధోని పూజ, గోపూజ, అమ్మవారికి హారతి, గాయత్రి మంత్రజపం చేసి వారికి మోక్షం సులభం అని అన్నారు. ఈ అవతారం ద్వారా భక్తులు జ్ఞానం శాంతి సత్సంకల్పాలను పొందుతారు అన్నారు. చిన్నారులు అమ్మవారి స్తోత్రాలు జపించగా భక్తులను ఆకట్టుకున్నారు. దర్శన నిమిత్తం వచ్చిన భక్తుల కు ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం.. సిడిపిఓ ఉమామహేశ్వరి



**ఓజిలి,మేజర్ న్యూస్** పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని సిడిపిఓ ఉమామహేశ్వరి అన్నారు. ఓజిలి మండలంలోని నెమళ్ళ పూడి అంగన్వాడి కేంద్రంలో లో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ.. గర్భిణీ, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలతో పాటుగా ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసు కోవాలని సూచించారు.తాజా పండ్లు,కూరగాయలు,పాలు తీసుకోవా లని,రక్త హీనత బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వయసు వచ్చేవరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని కోరారు.అలాగే పిల్లలకు బయటి జంక్ ఫుడ్ కొనివ్వకూడదని,వాటి వల్ల తరచూ అనారోగ్య బారిన పడి ఒబెసిటీ వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. పిల్లలు వయసుకు తగిన ఎదుగుదల ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సొమ్ము మాయం.. కడపిడికి మహిళల ఫిర్యాదు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ డీకే పల్లి పరిధిలోని డ్వాక్రా సంఘాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలంటూ మహిళలు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ను గురువారం డ్వాక్రా సంఘాల మహిళల కలిసి కోరారు.డీకేపల్లి పరిధిలో సుమారు 46 డ్వాక్రా సంఘాలు ఉండగా గత వైసిపి హయాంలో డ్వాక్రా సంఘాలకు సంబంధించి ప్రతినెల చెల్లించిన పొదుపు డబ్బును బ్యాంకులో జమ చేయకుండా స్వాహా చేశారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని మహిళలు కోరారు. ఇటీవల ఒక గ్రూపుకు సంబంధించి ఆడిటింగ్ చేస్తే సుమారు 9:30 లక్షల దాకా నిధులు పక్కదారి పట్టినట్లు తేలిందని మిగతా గ్రూపులకు సంబంధించి ఆడిటింగ్ చేసి పొదుపు సొమ్మును స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మహిళలు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన పిడి మెప్మా అధికారులతో సమావేశమయ్యారు. డ్వాక్రా సంఘాల పొదుపు సొమ్ము స్వాహా పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తక్కిన సంఘాలకు సంబంధించి మహిళల పొదుపు సొమ్ము ఏ మేరకు బ్యాంకులో జమ అయ్యింది ఎంత పక్కదారి పట్టింది అన్నదానిపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయించి చర్యలు తీసుకుంటామని పిడి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ఇంచార్జ్ కన్నన్,కో క్లస్టర్ తిరుమగళ్,నబి,గని సి ఎం ఎం మనోహర్ రెడ్డి సిసి శోభ, సీ ఓ స్వాతి పాల్గొన్నారు.

# విద్య విలువ తెలిసిన వ్యక్తి చంద్రబాబు

**తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు ఇచ్చిన మొదటి హామీ అయిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియను ఆచరణలో పెట్టడానికి అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి, నేడు ఆ హామీ అమలు చేయడం శుభ పరిణామం అని, ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ విజేతలకు సీఎం చంద్రబాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి లోకేష్ మొత్తం 15,941 మందికి డియస్సీ ఉత్సవ్ వేదికగా డీఎస్సీ నియామ కపత్రాలు అందజేయడం చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ విషయం అని కొనియాడారు. 'ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలి' అన్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యావంతుల సమాజంలో ఒక సెంటిమెంట్ అయ్యిందంటే దానికి కారణం డీఎస్సీ చరిత్రే చెబుతుందని,ఆ చరిత్రను కూటమి ప్రభుత్వం కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 5.3లక్షలమంది అభ్యర్థులు మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరవ్వడం జరిగింది. పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం, ఆ తర్వాత కీ, మెరిట్ జాబితాను ఆన్ లైన్ లో ప్రచురించడం, అన్ని స్థాయిలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేసి సమర్ధవంతంగా ఫిర్యాదులను పరిష్కరించేలా చేయడం లోకేష్ చిత్తశుద్ధి, సమర్థతతో సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకుడు మణి,గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.